క్లుప్తంగా

విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న భువనగిరి షీ టీమ్

ఆలేరురూరల్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి డివిజన్ షీటీం అధికారి రంగారావు మాట్లాడుతూ.. మహిళలకు పూర్తి సురక్షితమైన వాతావరణం అందించాలన్నదే షీటీం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్యామసుందరి, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, కోటగిరి శేఖర్, హరినాథ్‌రెడ్డి, సోమరాజు, విజయలక్ష్మి, స్వరూపరాణి, కవిత, మీరా, దర్గమ్మ, సక్రునాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పార్క్‌ అభివృద్ధి పనులపై సూపర్‌వైజర్‌తో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధ

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీలోని 2, 5వ వార్డుల్లో జరుగుతున్న పార్క్‌ల అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. పార్క్‌ల నిర్మాణం పనులు ఎక్కడి వరకు వచ్చాయి, ఎప్పటి వరకు పూర్తి అయివుతాయనే అంశాలను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్త గుండ్లపల్లిలో గౌడ కమ్యూనిటీ హాల్‌లో వృద్ధులకు, వికలాంగులకు, అర్హులైన లబ్ధిదారుల కోసం ఆసరా పింఛన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు పెంటయ్య, పార్క్ నిర్మాణాల సూపర్‌వైజర్ ఏలేందర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సాయి తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వీఆర్‌ఏలు



ఎమ్మెల్యేకు శాలువా కప్పి స్వీటు తినిపిస్తున్న వీఆర్‌ఏలు

సంస్థాన్ నారాయణపురం : సీఎం కేసీఆర్ వీఆర్‌ఏలకు పే స్కేల్ ప్రకటించడంతో మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో వీఆర్‌ఏలు కొండ రాజేంద్రకుమార్, గుండె శ్రీశైలం, బాజా వెంకటేష్, ధన్వంత్, బాలకృష్ణ తదితరులున్నారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు



కలిమెల నర్సయ్య-ఇందిర దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

ఆత్మకూరు(ఎం) : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న కలిమెల నర్సయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.యాదగిరి, పీఆర్ ఏఈ సునీత పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



మోత్కూరు : టీకాలు వేస్తున్న సిబ్బంది

మోత్కూరు : వర్షాకాలంలో పాడి పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ కోసం ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి వల్లాల సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం, మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాలు నెలరోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో దత్తప్పగూడెం సర్పంచ్ ఎలుగు శోభ, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ స్వప్న, పశువైద్యసిబ్బంది ఉన్నారు.

అడ్డగూడూరు : పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి అనిల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని డి.రేపాకలో పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.

ఆసుపత్రి నిర్మాణంతో మెరుగైన వైద్యసేవలు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : పట్టణంలో నిర్మించే వంద పడకల ఆసుపత్రితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలో రూ.35.95కోట్లతో నిర్మించతలపెట్టిన వంద పడకల ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణ నమూనాను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుకున్న ప్రకారంగా పనులు జరగాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. అనేక మండలాల నుంచి నిత్యం వచ్చే ఎంతో మంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ ఈఈ అజీజ్, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ పాండురంగం, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, ఆలె నాగరాజు, లింగస్వామి, సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, గ్రంథాలయ, షాదిఖానా చైర్మన్‌లు ఊడుగు మల్లేష్, ఎండీ.ఖలీల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : ఆసుపత్రి భవన నిర్మాణ నమూనాను మ్యాప్‌లో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ఎమ్మెల్యే కూసుకుంట్లకు వినతి

మండలంలోని కుంట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పద్మానగర్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు సత్యనారాయణరెడ్డి, వెంకటేశం, సరస్వతి, కల్పన, సుజాత ఉన్నారు.

ప్రజల ఆరోగ్యాలకు అధిక ప్రాధాన్యం

ప్రజల ఆరోగ్యాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పట్టణంలో సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, శ్రీనివాస్, బాబాషరీఫ్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తా : ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం : ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తాత్కాలికంగా ట్రైబల్ గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం ఓ ప్రైవేట్ పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 10రోజుల్లో గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచ్‌లు దోనూరి జైపాల్‌రెడ్డి, సికిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ గాలయ్య, యాదిరెడ్డి, రాజు, భిక్షం, లక్ష్మయ్య, రమేష్ తదితరులున్నారు.

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్ : గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రజలు వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మిశ్రీనివాస్, పద్మశ్రీశైలం, ఎంపీటీసీ రజితఅమరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామానికి చెందిన మురళి యువసేన సభ్యులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిశారు. గ్రామ సమీపంలోని మూసీ వంతెన నిర్మాణం చేపట్టాలని, పాఠశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందించి పాఠశాల నిర్మాణానికి రూ.30లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని పులిగిళ్లలో గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరడంతో వెంటనే స్పందించి రూ.10లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పులిగిల్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి, గౌడ,మురళీ యువ సేన సభ్యులు నవీన్, దిలీప్, ఉదయ్, చరణ్, వెంకటేష్ ఉన్నారు.



బీబీనగర్ : ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

బీమా చెక్కు అందజేత

భువనగిరి : మండలంలోని కేసారం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త ఎల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో పార్టీ తరపున మంజూరైన రూ.2లక్షల చెక్కును సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మృతుడి కుటుంబానికి అందజేశారు.

త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతా : చింతల

భూదాన్‌పోచంపల్లి : త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని, ఈ విషయంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జానారెడ్డితో పాటు ఢిల్లీ పెద్దలతో మాట్లాడుతున్నానని బీఆర్‌ఎస్ నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 6నెలలుగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు చర్చలు జరుగుతున్నాయని, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అంతర్థాంతరంగా పార్టీని వీడినా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలెవరూ అధైర్యపడవద్దన్నారు. ఎన్నికల వరకు బీఆర్‌ఎస్ పార్టీని ఖాళీ చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చినా సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. సమావేశంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు అనిరెడ్డి జగన్‌రెడ్డి, విష్ణు, రాజు, శ్రీనివాస్, చంద్రవాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత వెంకటేశ్వర్‌రెడ్డి

సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి..

వలిగొండ : వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో వస్తానని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, సామ రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, రసూల్ పాల్గొన్నారు.

'భగీరథ' కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

భువనగిరి : మిషన్ భగీరథ కార్మికులకు కనీసం వేతనం రూ.26వేలు చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణ శివారులోని మిషన్ భగీరథ ఎస్‌ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం 107 పాత జీఓ ప్రకారం కార్మికులకు రూ.9,924లు చెల్లిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎస్‌ఈకి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించి అనంతరం ర్యాలీగా మిషన్ భగీరథ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో రాంబాబు, రాములు, శ్రీను, కుమారస్వామి, జంగయ్య, ప్రసాద్, కొండల్, సంతోష్, ఉపేందర్ పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో సమస్యల పరిష్కారానికి తీర్మానాలు

మోత్కూరు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. గతంలో ఉన్న పశువుల ఆస్పత్రి భవనంలో హెల్త్ సబ్‌సెంటర్‌గా ఏర్పాటు చేయాలని తీర్మానించారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ నిమిత్తం మరో ట్రాక్టర్ ట్రాలీ కొనుగోలు చేయుటకు తీర్మానించారు. అదేవిధంగా వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌కు నూతన మీటర్లు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. పట్టణంలో వీధి లైట్లు పనిచేయడం లేదని, మరమ్మతులు చేయించాలని ప్రజా ప్రతినిధులు సమస్యను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా పలు సమస్యలపై సభ్యులు ప్రస్తావించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పురుగుల వెంకన్న, కళ్యాణ్‌చక్రవర్తి, గుర్రం కవిత, శిరీష, వనం స్వామి, కుమారస్వామి, మల్లమ్మ, సుజాత, నర్సింహ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

పౌరహక్కులపై అవగాహన



బీబీనగర్ : అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఐ

బీబీనగర్ : మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలోని ఎస్సీకాలనీలో సోమవారం పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీలకు ఉన్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, ఆర్‌ఐ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ శ్రీనివాస్, కార్యదర్శి సునీత, కానిస్టేబుల్స్ వీరభద్రారెడ్డి, వెంకటేశం, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : కులమతాలకు అతీతంగా ప్రతీఒక్కరూ గ్రామాల్లో ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని ఆర్‌ఐ సునీల్ అన్నారు. సోమవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. అనంతరం దళిత వాడలో సహభోజనాలు చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆడెపు విజయ, ఆనంద్, శశిధర్ రెడ్డి, స్వామి, శ్రీనివాస్, భిక్షపతి ఉన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భువనగిరి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అయిలయ్య, శంకర్, ఎల్లేష్, కోటేష్‌కుమార్, అంజనేయులు, బుజ్జమ్మ, అనిత ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో సంఘం అధ్యక్షుడు రామనర్సయ్య, బాలరాజు, ఎల్లంల సత్యనారాయణ, శ్రీనివాస్, నర్సింహ, జగత్‌రెడ్డి, స్వప్న, మొగులయ్య, కృష్ణ పాల్గొన్నారు.

బీబీనగర్ : తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీఓ జాకీర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు గాడి శ్రీనివాస్, ఈశ్వర్, యాదమ్మ, రమేష్, రామరావు, బాలయ్య ఉన్నారు.

చౌటుప్పల్ : గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మెకు సోమవారం మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. సమ్మెలో భాగంగా స్థానిక బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వలిగొండ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కార్మికుల యూనియన్ నాయకుడు వడ్డెమాను వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ, మధు, అంజయ్య, రాజు, సత్యం, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. సమ్మెలో భాగంగా సోమవారం కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. అనంతరం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు చాంద్‌పాష, లింగస్వామి, ఉపేందర్, బాబు, శారద, శంకర్, స్వామి, పద్మ, నర్సింహ, రాణి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఆత్మకూరు(ఎం) : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో కార్మికులు కూరెల్ల కృష్ణయ్య, నోముల స్వామి, పెండెం సత్యపాల్, చింతల స్వామి, రామనర్సయ్య, లలిత, పద్మ, యాదయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 26వ రోజుకు చేరుకుంది. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తద్వారా విధుల్లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కార్మికులు సూరారం భాస్కర్, నాగయ్య, పరశురాములు, కృష్ణ, అంజయ్య, శివరాజ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

సమ్మెకు సీపీఎం నాయకుల సంఘీభావం

రామన్నపేట : గ్రామపంచాయతీ కార్మికులు డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు సోమవారం సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు కూరెళ్ల నర్సింహాచారి ఆర్థిక సహకారంతో కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘీభావం తెలిపిన వారిలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గొరిగె సోములు, కల్లూరి నాగేష్, బల్గూరి అంజయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, రాము, శ్రీనివాస్‌చారి, బాబు, స్వామి పాల్గొన్నారు.



బొమ్మలరామారం : ధర్నా చేస్తున్న కార్మికులు

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మె సోమవారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కడియం సోమన్న, కురాకుల వెంకన్న, శ్యామ్‌సుందర్, కార్మికులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జీపీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేసి ఆరోగ్య భద్రత కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శివర్గ నాయకులు సల్లూరి కుమార్, సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన జీపీ కార్మికుల సమ్మెలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గూదే ఎల్లయ్య, సిద్దెంకి యాదగిరి, లక్ష్మీకాంతం, బాలయ్య, అండమ్మ, బాలమణి పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

గుండాల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 26రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గ్రామ పంచాయతీ కార్మికులు వాపోయారు. సోమవారం కార్మికులు ఎంపీడీఓ జి.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి సత్యనారాయణలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పరశురాములు, గిరిబాబు, శ్రీను, నర్సింహాచారి, గోపాల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దు

వలిగొండ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని అందరికి అండగా పార్టీ ఉంటుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు కాంగ్రెస్ పార్టీ వీడితే నష్టం లేదని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో నిబద్ధతతో ఉన్నారని అన్నారు. కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తన వ్యక్తి గత ప్రయోజనాల కోసమే పార్టీ మారడని విమర్శించారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శి కసుబా శ్రీనివాస్‌రావు, పంజాల రామాంజనేయులు, తుమ్మల యుగేందర్ రెడ్డి, బడుగు సత్యనారాయణ, వంగాల అశోక్, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డి, సతీశ్, శ్రీనివాస్ ఉన్నారు.

టికెట్ ఎవరికి ఇచ్చినా గెలిపించుకుంటాం

భూదాన్‌పోచంపల్లి : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇచ్చినా సమష్టిగా కృషిచేసి గెలిపించుకుంటామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. సోమవారం మండలంలోని జూలూరులో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పోచంపల్లి మాజీ జెడ్పీటీసీగా సేవలందించి, ప్రస్తుతం కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న బీసీ సామాజికవర్గానికి చెందిన పాక మల్లేశ్‌యాదవ్‌కు డీసీసీ పదవి ఇవ్వాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, కె.రఘుమారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, బండారు ప్రకాశ్‌రెడ్డి, సర్పంచులు శంకరయ్య, లింగస్వామి, శ్రీనివాస్, సాయి, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

యువకుడి చికిత్సకు చేయూత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన కాసర్ల దీపక్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడి వైద్యఖర్చుల కోసం మన మోత్కూరు వాట్సాప్ గ్రూపును ఆశ్రయించగా దాతల సహకారంతో అందించిన రూ.50 వేలు, విల్స్ క్రికెట్ అసోసియేషన్ యూత్ సభ్యులు అందించిన రూ.50వేల నగదును యువకుడి తండ్రి రవీందర్‌రెడ్డికి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రూపు సభ్యులు సోంబాబు, వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మత్స్యగిరి, రాంప్రసాద్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సంస్థ ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి మెట్టు మంగేష్, అనిల్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు

సంక్షిప్త సమాచారం

పెండింగ్ పింఛన్లు మంజూరు చేయాలి

బొమ్మలరామారం : అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సరితకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో భారతమ్మ, మైసయ్య, జహంగీర్, అనసూయ, రమాదేవి, మురళి, జయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : ప్రజలు తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సబ్‌పోస్ట్ మాస్టర్ శివరామకృష్ణ అన్నారు. ఇప్పటి వరకు మార్కండేయ కాలనీలో ఉన్న పోస్టాఫీస్‌ను వ్యవసాయ మార్కెట్‌కు ఎదురుగా నూతన భవనంలోకి మార్చారు. ఈ మేరకు సోమవారం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సిబ్బంది షబ్బీర్, మసూద్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వసతి కల్పించాలని కలెక్టర్‌కు వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుల సురేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాలకు చెందిన విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వారికి పట్టణంలో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టళ్లలో వసతి సదుపాయం కల్పిస్తే వారి విద్యాభ్యాసం సజావుగా కొనసాగుతుందని వినతితో పేర్కొనట్లు తెలిపారు.

హామీలు అమలు చేయాలి

ఆలేరురూరల్ : సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఐజేయూ కమిటీ పిలుపు మేరకు పోస్ట్‌కార్డుల కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పి.మాధవరెడ్డి, మల్లయ్య, ఖుర్షిద్‌పాషా, ఉపేందర్, శివకుమార్, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సహాయంపై అవగాహన సదస్సు

భువనగిరిటౌన్ : పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.శంకర్ పాల్గొని న్యాయ సహాయం, విపత్తు పరిహార చట్టాలు, బాలల చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయం అధికారి మధుసూదన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ బి.జయశ్రీ, సభ్యులు ఇస్తారి, రుద్రమ, శివరాజు, డీసీపీఓ సైదులు, పారాలీగల్ వలంటీర్ కె.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఆర్థికసాయం అందించాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అందిస్తున్న రూ.లక్ష ఆర్థికసాయాన్ని పారదర్శకంగా అందించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకుడు వడ్డెమాను బాల్‌రాజ్, వడ్డేబోయిన వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కలెక్టరేట్‌లో బీసీ అభివృద్ధి అధికారి పి.యాదయ్యకు వినతిపత్రం అందజేశారు.

ఒకే పరీక్షా కేంద్రం ఉండాలి

మోటకొండూర్ : గురుకుల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలు స్వంత జిల్లాలో ఒకే కేంద్రంలో పరీక్ష రాసేలా చూడాలని పీవైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పరీక్షా కేంద్రాలు సుదూరంలో కేటాయించడాన్ని నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, శ్రీకాంత్, బాలకృష్ణ, కృష్ణ, బాలరాజు, ప్రసాద్, బాబు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

భువనగిరి టౌన్ : జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌రావుకు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టర్‌లో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తవిటి మల్లారెడ్డి, అధ్యక్షుడు మన్నె యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి సువర్ణ నర్సిరెడ్డి, భువనగిరి మండల అధ్యక్షుడు గంగాదేవి మహేష్, కార్యదర్శి శ్రీనివాస్, డీలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ప్రతినిధి బృందం సభ్యులు అంగడిని పరిశీలించి వ్యాపారులతో మాట్లాడారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, స్వామి, శ్రీశైలం, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

భువనగిరిటౌన్ : వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పట్టణంలో వర్షాల ముంపు ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో బాలయ్య, గణేష్, రాజు, శరత్, ప్రశాంత్, సురేష్ ఉన్నారు.

కరపత్రాల విడుదల

రామన్నపేట : సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ- ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆగస్టు 5నుంచి 15వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సమరభేరి సైకిల్‌యాత్రను నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రు అనిల్ కుమార్, వనం రాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సైకిల్‌యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.

ఏఎస్‌ఐకి సన్మానం

మోత్కూరు : పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పని చేసిన కరుణాకర్‌రావు చౌటుప్పల్‌కు బదిలీ కావడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి,హెడ్‌కానిస్టేబుల్ పరకాల శ్రీశైలం తదితరులున్నారు.

చెరువు అలుగును ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

భువనగిరి టౌన్ : ఆత్మకూరు(ఎం) మండలంలోని కోరటికల్ గ్రామంలో గల నల్లచెరువు, ఉమ్మరివాని చెరువు అలుగును ధ్వంసం చేసిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలని స్థానిక మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.